India Media Monitor

# Eenadu

## Equalise number of UG,PG medical seats:Dr.Devi shetty

**Date: 30/07/2013 | Edition: Bangalore | Page: 6 | Source: Bureau | Clip size (cm): W: 26 H: 6**

Clip: 1 of 1




కార్యక్రమంలో వైద్య విద్యార్థులతో డా.దేవీశెట్టి

# వైద్య పీజీ సీట్లు పెరగాలి: డా.దేవీశెట్టి

బెంగళూరు, జులై 29 (న్యూస్‌టుడే): వైద్య పట్టభద్రుల సంఖ్యను పెంచేందుకు 'సేవ్ ద డాక్టర్స్' పేరిట జాగృతిని ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ వైద్యుడు డా.దేవీ శెట్టి ప్రకటించారు. భారతీయ వైద్య మండలి, ఆరోగ్య సేవల భర్తీ సంఘం సహకారంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తామని తెలిపారు. సోమవారమిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ ఆందోళనకు దేశవ్యాప్తంగా మూడు లక్షల మంది వైద్య విద్యార్థులు, యువ వైద్యులు మద్దతు పలుకేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసిన తరువాత కోరిన ప్రత్యేక విభాగాల్లో స్నాతకోత్తర (పీజీ) కోర్సులు చేయాలనుకున్నవారు సీట్లు దొరక్క నిరాశకు గురవుతున్నారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలకు నుంచి వచ్చి ఎంబీబీఎస్ చదివి, పీజీ చేయలేని వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ప్రజా ఆరోగ్య సేవల్ని మెరుగు పరచేందుకు, వైద్యుల కొరత పరిష్కారానికి సీట్ల సంఖ్యను పెంచవలసి ఉందన్నారు. సేవ్ ది డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఇంటర్న్‌షిప్ కార్యక్రమాల్ని నిర్వహిస్తామన్నారు. భారతీయ వైద్య మండలి ముఖ్య కార్యదర్శి డా.నరేంద్ర సైనీ, డా.నవనీత్ మైత్రేజా, వివిధ ఆస్పత్రుల వైద్యులు, యువ వైద్యులు, వైద్య విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.